# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 464 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,ఆదివారం.14.09.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







# భారతదేశంలో అతిపెద్ద లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ స్టోర్, GOYAZ, ఇప్పుడు తెలంగాణ, ఖమ్మం లో దాని 14వ స్టోర్‌ను ప్రారంభిస్తోంది.

## అభినేత్రి మిస్. భాగ్యశ్రీ బోర్స్ గారి చేతుల ద్వారా ప్రారంభించబడింది









**నివాస్ న్యూస్ ప్రతినిధి**

GOYAZ సిల్వర్ జ్యువెలరీ విభాగాన్ని కొత్త రీతిలో నిర్వచిస్తూ దక్షిణ భారతదేశంలో వేగంగా విస్తరిస్తోంది. ఖమ్మం స్టోర్‌ను 13 సెప్టెంబర్ ఉదయం 10:41కి ప్రముఖ నటీమణి మిస్. భాగ్యశ్రీ బోర్స్ గారు ప్రారంభించారు. ఈ స్టోర్ లగ్జరీ మరియు సంపదకు ప్రతీకగా ఉంది, మీరు ఇక్కడ పొందగల సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ అనుభవం విభిన్నమైనదిగా ఉంటుంది. మొత్తం 1800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేయబడిన ఈ స్టోర్ మీ మనసులో నిలిచిపోయే అందమైన అనుభవాన్ని అందిస్తుంది. మీ లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ గమ్యం GOYAZ, సెప్టెంబర్ 13 నుండి అక్టోబర్ 5 వరకు, అద్భుతమైన ప్రారంభ ఆఫర్లతో మీకు ఆశ్చర్యాన్ని అందిస్తుంది:

1,00,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 50,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది

50,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 25,000 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది

25,000 విలువైన సిల్వర్ జ్యువెలరీ కొనుగోలు చేస్తే 12,500 విలువైన (ఎంపిక చేయబడిన డిజైన్లు) సిల్వర్ జ్యువెలరీ ఉచితంగా అందుతుంది

GOYAZ త్వరలో కొత్త మార్కెట్లలో కూడా ప్రవేశించబోతుంది. GOYAZ ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి, భారతదేశంలోని అతిపెద్ద సిల్వర్ జ్యువెలరీ బ్రాండ్‌ను అనుభవించండి!

# యూరియా సమస్యలపై నేడు రేవంత్ రెడ్డి సమీక్ష



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

గత రెండు నెలలుగా రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో సతమతవుతుంటే, ఈరోజు మొద్దు నిద్ర లేచి యూరియా సమస్యలపై సమీక్ష నిర్వహించనున్న రేవంత్ రెడ్డి.


# జన సైనికులు, కూటమి శ్రేణులకు పవన్ కళ్యాణ్ సూచన

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టించే వారి ఉచ్చులో పడవద్దు.. కుట్రలు చేసేవారి కుయుక్తులను పదేళ్లుగా చూస్తున్నాం. రెచ్చగొట్టేలా అభ్యంతకరంగా మాట్లాడే వారిపై చట్టప్రకారం ముందుకు వెళ్లాలి. ఎవరు ఆవేశాలకు లోనై ఘర్షణకు తావియ్యొద్దు.. తప్పు చేసిన ప్రతి ఒక్కరిని చట్టం ముందు నిలబెట్టాలి. వారి దుష్ప్రచారాన్ని ప్రజాస్వామ్య విధముగా చట్టప్రకారం తిప్పికొడదాము. సామాజిక మాధ్యమాల్లో అసభ్యంగా మాట్లాడుతున్నారు



మచిలీపట్నం ఘటనపై అంతర్గత విచారణ చేయాలని పార్టీ నేతలకు సూచించా డిప్యూటీ సీఎం పవన్

# నేడు మణిపూర్ పర్యటకు ప్రధాని మోదీ.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 మణిపూర్ హింస తర్వాత తొలిసారి వెళ్తున్న మోదీ. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మోదీ. చురచాంద్ పూర్ బహిరంగసభలో పాల్గొననున్న ప్రధాని. అనంతరం ఇంఫాల్ లో పర్యటించనున్న ప్రధాని మోదీ.

# పటాన్ చేరు లో.. సెప్టెంబర్ 29న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండుగ

-పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం
-ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య పండుగలు నిర్వహించుకోవాలి.
-ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చేరు: సెప్టెంబర్ 13 ( నివాస్ న్యూస్ ప్రతినిధి)**

పటాన్చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29, సోమవారం రోజున, దసరా పండుగను అక్టోబర్ 2, గురువారం రోజున నిర్వహించుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన.సమావేశం నిర్వహించగా..స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29వ తేదీ, సోమవారం సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ అత్యున్నత టాప్ మూడు పదవులు అత్యంత సామాన్య కుటుంబాల నేపథ్యం నుండి వచ్చినవాళ్లు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

(1) రాష్ట్రపతి,
(2) ఉపరాష్ట్రపతి,
(3) ప్రధానమంత్రి.
రాచరిక కుటుంబాల
నేపథ్యం లేదు
తరతరాల రాజకీయా
వారసత్వం లేదు
వ్యాపార సామ్రాజ్య
అధినేతల పిల్లలు కారు
అదృష్టం కలిసి వచ్చి
గెలిచినోళ్లు అస్సలే కాదు
మరి ఎవరు?
తొలినుండి తాము నమ్మిన
సిద్ధాంతానికే కట్టుబడినవాళ్లు
చిన్న, గిరిజన, మధ్యతరగతి కుటుంబాల నేపథ్యం నుండి.
అత్యున్నత స్థాయికి వచ్చిన
అతి సామాన్యులు వీళ్ళు.
అవినీతికి ఆస్కారమివ్వని
నిశ్వార్థపరులు వీళ్ళు
అధికారం కోసం పార్టీలు మార్చే అవకాశవాదం తెలియనివాళ్ళు
ప్రజల బాగుకోసమే పరితపించే
ప్రధాన సేవకులు వీళ్ళు
మేరా భారత్ మహాన్

# ప్రతి గ్రామంలో తిరిగి జనసేన పార్టీ ని మక్తల్.నియోజక వర్గంలో బలోపేతం చేస్తున్న డాక్టర్ మణికంఠ గౌడ్





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. శనివారం కర్ణాటక రాష్ట్రం మరియు తెలంగాణ రాష్ట్రం సరిహద్దున కృష్ణ నది మధ్యలో ఉన్న రాయచూరు జిల్లా కుర్వాపురం గ్రామంలో తెలంగాణ జనసేన పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ అభిమానులు యువకుల ఆహ్వానం మేరకు మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ మరియు మణికంఠ టీమ్ కూర్వాపురం అనే గ్రామానికి వెళ్లడం జరిగింది అదేవిధంగా డాక్టర్ మణికంఠ పార్టీ గురించి పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు నిజాయితీ దేశం కోసం ఆలోచించే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన అడుగుజాడల్లో మనం నడుస్తున్నందుకు ఎంతో గర్వంగా ఉందని ఈ జన్మలో ఈ అవకాశం మనకు దక్కడం పూర్వజన్మ సుకృతం అని డాక్టర్ మణికంఠ గౌడ్ జనసేనపార్టీ గురించి కొత్తగ పార్టీ లో చేరిన జనసైనికులకు వివరించి పార్టీలో చేర్పించడం జరిగింది అక్కడ పార్టీలో చేరిన యువకులు ఎంతో ఉత్సాహంగా ఎంతో సంతోషంగా పార్టీలో స్వచ్ఛందంగా దాదాపుగా 25 నుంచి 30 మంది చేరారు పార్టీలో చేరిన నరసింహ యాదవ్,విష్ణుయాదవ్, నారాయణ,నరసింహ మాట్లాడుతూ ఇక నుండి మేమంతా పార్టీ కోసం కర్నాటకలోనే కాదు సరిహద్దున ఉన్న తెలంగాణలో కూడా మా వంతుగా క్రియాశీలకంగా ప్రచార కార్యక్రమాల్లో సమస్యల పైన పోరాటం లో మీతో కలిసి పోరాడతామని తెలిపారు పార్టీ లో కొత్త గా చేరిన వారు లిశివరాజ్ ,శంకర్, ఎల్లేష్ వీరేశ ,దత్తు ,అంబ్రేష్, గోవర్ధన్ యాదవ్ తదితరులు.పార్టీ లో చేరారు చేరిన వారందరికీ డాక్టర్ మణికంఠ గౌడ్ కండువాలు కప్పి సగర్వంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. అదే గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ దత్తాత్రేయ రెండో అవతారం దత్త పీఠం దేవాలయం లో పూజలు నిర్వహించారు చేరిన అందరు కూడా ఈ రెండో పీఠమైనటువంటి దత్తాత్రేయ దేవాలయం కు పేఠాపురం దతత్రేయ ఆశీర్వాదం తో గెలిచిన మా ఆరాధ్య దైవం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సార్ ఒక్కసారి రావాలని మనస్ఫూర్తిగా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో కె రామన్ గౌడ్, భీమషేణ్ ,శివప్రసాద్ ,భీమేష్ ,ఉమేష్ బిగ్ బాస్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత రైతు కుటుంబాలను ఆదుకుంటాం సీఎం రేవంత్ రెడ్డి.

## ఫలించిన మంత్రి వాకిటి శ్రీహరి కృషి



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట.జిల్లా మక్తల్.కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో భూములు కోల్పోతున్నటువంటి రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ నేడు హైదరాబాద్ సీఎం నివాసంలో ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి నారాయణపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి పర్నిక రెడ్డి కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది అందుకు స్పందించిన సీఎం మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో మక్తల్, నారాయణ పేట నియోజకవర్గాల్లో భూములు కోల్పోతున్నటువంటి రైతులు సంతోష పడేలా సరైన నష్టపరిహారం ఇప్పిస్తామని సీఎం అన్నారు అనంతరం గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ మమ్మల్ని,మా ప్రాంతాన్ని, మా ప్రాంత రైతులను దృష్టిలో పెట్టుకొని ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇస్తానని తెలియజేసిన మన ప్రియతమ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి నా తరపున, మరియు మక్తల్ నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు అప్పుడైనా,ఇప్పుడైనా, పేదోడి గురించి గానీ రైతుల గురించి గానీ ఆలోచించేది ఈ భారత దేశంలో ఏ పార్టీ అయినా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని మంత్రి వర్యులు అన్నారు

# భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం 86 శాతం పూర్తి



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి విమాన సర్వీసులు 2026 జూన్‌లో ప్రారంభమవుతాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. విమానాశ్రయ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు.

# గుంటూరు ఎన్ టివితో ఆయేషామీరా తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా.

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 సీబీఐ ఇచ్చిన నోటీసులు తిరస్కరించాం. విచారణ పూర్తయ్యిందని నివేదికను సీల్డ్ కవర్ లో కోర్టుకు సీబీఐ అందించింది. మళ్లీ సత్యంబాబుపై కేసు నమోదుకు మా అభ్యంతరాలు అడగడమేంటి?. అయేషామీరా హత్య కేసులో న్యాయం జరగడం లేదు. 18 ఏళ్లు పూర్తైనా అసలు కారణం బయటకు రావడం లేదు. సత్యంబాబు ఈ కేసులో నిందితుడు కాదు. పోలీసులు, సిట్, ఇప్పుడు సీబీఐ కూడా న్యాయం చెయ్యలేకపోయింది. సీబీఐ విచారణ నివేదిక మాకెందుకు ఇవ్వలేదు. అయ్యేషా మీరా హత్య కేసులో న్యాయం కోసం మా ఆచారాలను కూడా లెక్కచెయ్యలేదు.



ఎవరో ఒకరిని ఇరికించి చేతులు దులుపుకుంటామంటే ఎలా?. సీబీఐ విచారణ నివేదిక మాకు ఇస్తే అప్పుడు మా అభ్యంతరాలు చెబుతాం ఆయేషామీరా తల్లిదండ్రులు

# మహిళలకు అండ మంచిర్యాల షీ టీమ్స్

**మహిళ రక్షణ.మా ప్రధాన లక్ష్యంమంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్ ఐపిఎస్**
**మంచిర్యాల జోన్ పరిదిలో ఈ సంవత్సరం ఆగస్టు వరకు 81 మంది పోకిరీలను పట్టుకున్న షీ టీమ్స్**

**రామగుండం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

షీ టీమ్స్ కి అందిన ఫిర్యాదులలో మంచిర్యాల జోన్ షి టీం కి మొత్తం అందిన ఫిర్యాదులు -114 వాటిలో క్రిమినల్ కేసులు-18, పెట్టి కేసులు-07 మరియు 89 కౌన్సెలింగ్ మరియు వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

బాధిత మహిళలకు పోలీస్ ఎల్లప్పుడూ మీకు అండగా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించాలని డీసీపీ ఎగ్గడి భాస్కర్ సూచించారు. స్థానిక డీసీపీ కార్యాలయంలో శనివారం షీ టీమ్, మహిళా పోలీస్ స్టేషన్, భరోసాసెంటర్ సిబ్బందితో సమీక్ష సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

జిల్లాలో షీ టీమ్స్, ప్రధానంగా ఇదివరకే గుర్తించిన హాట్ స్పాట్స్ ప్రతీరోజు సందర్శించాలని సూచించారు. ఈవ్ టీజర్ లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని తెలిపారు. స్కూళ్లు, కళాశాలలు, జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

మహిళా యువతలో ఉండే హాస్టల్స్ మరియు ఉమెన్ వర్కింగ్ హాస్టల్స్ లను సందర్శించి అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా, సెక్యూరిటీ గార్డ్, ఒక మహిళ ఇన్చార్జి తప్పనిసరిగా ఉండేలా చూడాలి అదేవిధంగా అక్కడ పనిచేసే వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి.

భరోస కేంద్రాలలో బాధిత మహిళ లేదా బాలికకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు మీకు అండగా పోలీస్ ఉందనె మనోధైర్యాన్ని కల్పించాలి. భరోసా సెంటర్లో లీగల్ అడ్వైజర్, కౌన్సిలర్, మెడికల్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి. లైంగిక వేధింపులకు గురైన మహిళలు లేదా బాలికల కు సంబందించిన కేసు పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు సపోర్టుగా వారి మానసిక పరిస్థితి, వారి విద్యా పరిస్థితుల గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ ఉండాలి.

పిల్లల పోర్న్ వీడియోలు, అత్యాచారం, సామూహిక అత్యాచారం వీడియోలు అప్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, డౌన్‌లోడ్ చేయకూడదు. దీనిని ఐటీ యాక్ట్ లోని సెక్షన్ 67బీ కింద నేరంగా పరిగణిస్తారు. పిల్లలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి వీడియోలు ప్రదర్శించడం లేదా సర్క్యులేట్ చేయడం నేరమని ఈ సెక్షన్ చెబుతోంది. పోక్సో చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం పిల్లలకు సంబంధించి అశ్లీల వీడియోలను



స్టోర్ చేయడం లేదా కలిగి ఉండటం నేరం.ఈ చట్టాల ప్రకారం నేరం రుజువైతే జైలు శిక్ష లేదా జరిమానా.. లేదా జైలు శిక్ష, జరిమానా కలిపి విధించే అవకాశం ఉంది.చిన్నారులకు సంబంధించి పోర్న్, రేప్, సామూహిక అత్యాచారాల వీడియోలు ఇంటర్నెట్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్‌లోడ్ చేయడం, గూగుల్ డ్రైవ్‌లో స్టోర్ చేస్తే, వెంటనే మెయిల్ ఐడీ, ఐపీ అడ్రస్ గుర్తించేలా నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ ప్లాయిటెడ్ చిల్డ్రన్(ఎన్‌సీమెక్) వద్ద వ్యవస్థ ఉంది.ఇది డార్క్, డీప్ వెబ్ తోపాటు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేస్తుంటుంది.మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని, సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. మహిళలు వేదింపులకు గురి అయినప్పుడు వెంటనే ని, రామగుండం షి టీం వాట్సాప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా మంచిర్యాల షి టీం 8712659385 నెంబర్ లేదా 100 నెంబర్ కు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, మంచిర్యాల జోన్ షీ టీం ఇన్చార్జి మహిళా ఎస్సై ఉషారాణి , హైమ, భరోసా సెంటర్ సిబ్బంది మరియు షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాల నియంత్రణకు ఆలోచిస్తున్నాం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. నిబంధనల రూపకల్పనకు మంత్రివర్గ ఉపసంఘం కృషిచేస్తోంది. కొందరు విదేశాల్లో ఉంటూ ఇష్టానుసారం చేస్తున్నారు. సాంకేతిక సాయంతో ఎక్కడ ఉంటున్నారో కూడా తెలుసుకోవచ్చు. ఎక్కడో దాక్కుని పోస్టులు పెట్టే వారిపైనా కఠిన చర్యలకు చట్టం రాబోతోంది. సామాజిక మాధ్యమాల్లో మహిళలపై వ్యక్తిత్వ హననం ఎక్కువవుతోంది : హోంమంత్రి వంగలపూడి అనిత

# కలర్‌షైన్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం

గూడూరు టౌన్ (తిరుపతి జిల్లా) : **నివాస్ న్యూస్ ప్రతినిధి** తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పరిధిలోని 'కలర్‌షైన్' ఫ్యాక్టరీలో శనివారం భారీ ప్రమాదం చోటుచేసుంది. ఈ ప్రమాదంలో జింక్ ద్రావణం మీద పడి ఒక కార్మికుడు చనిపోయారు. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొలుత నెల్లూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమించడంతో చెన్నయ్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పరిధిలోని తుంగపాలెంలో 'కలర్‌షైన్' పరిశ్రమ ఉంది. ఇందులో రంగురంగుల లేటెస్టు రేకులను తయారు చేస్తుంటారు.

# మక్తల్.మార్కెట్ నూతన కార్యదర్శి ఇంచార్జ్ భారతి. పదవి బాధ్యతలు స్వీకరణ.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో. మార్కెట్ నూతన కార్యదర్శి ఇంచార్జిగా మేడం భారతి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా మక్తల్ మార్కెట్ కమిటీ తరపున మరియు కార్యాలయ సిబ్బంది తరపున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి భారతి మేడం మాట్లాడుతూ మక్తల్ మార్కెట్ ను అభివృద్ధి పథంలో తేవడానికి కృషి చేస్తానని తెలియజేసినారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి వైస్ చైర్మన్ గణేష్ కుమార్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు రంజిత్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి టీ నాగరాజు శాలంబిని ఉమార్ మొహమ్మద్ ఫయాజ్ ఆంజనేయులు బాలప్ప మహేష్ అందాల జనార్ధన్ గుప్తా నాగప్ప గుర్లపల్లి రాములు కార్యాలయ సిబ్బంది సూపర్ వైజర్ లింగప్ప సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హీరోయిన్ ఐశ్వర్య రాయ్ పై ఢిల్లీ హై కోర్ట్ సంచలన తీర్పు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

అనుమతి లేకుండా తన ఫోటోలను, వీడియోలను వాడుకుంటున్నారని ఇటీవలే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన ఐశ్వర్య. కొందరు గుర్తుతెలియని వ్యక్తులు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఐశ్వర్యకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఇకపై ఐశ్వర్య రాయి అనుమతి లేకుండా ఆమె ఫొటోలను, పేరును వాడడానికి వీల్లేదని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఆమె ప్రచార,వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది.

# బీఫార్మసీ స్టూడెంట్ దారుణ హత్య



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

కరెంట్ ఆఫీస్ సెంటర్లో బీఫార్మసీ ఫైనల్ ఇయర్ కంప్లీట్ అయినా స్నేహితులని మాట్లాడాలని రూముకి పిలిచి కత్తితో పొడిచి చంపిన స్నేహితుడు హత్య అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్లో లొంగుబాటు

# ఆదివాసి హక్కులు చట్టాలపై సెమినార్ లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




**భద్రాచలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

భద్రాచలం మండలంలో ఆదివాసి అభ్యుదయ భవన్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ 13వ తారీకు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు – చట్టాల పై సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదివాసి హక్కులు – చట్టాలపై అవగాహన పై మాట్లాడుతూ ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఖణవగ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఇట్లు ప్రోగ్రామ్ ఇన్చార్జి ఎండి నవాబ్

# అల్లూరి జిల్లాలో 1000 కేజీల గంజాయి స్వాధీనం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

అల్లూరి జిల్లా గోమాంగి వద్ద ఓ వాహనంలో తరలిస్తున్న రూ. 25 లక్షల విలువ చేసే 45 బస్తాల్లోని వెయ్యి కేజీల గంజాయి పట్టివేత.

# ధరలను తగ్గించిన హెచ్‌యుఎల్

న్యూఢిల్లీ : ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యుఎల్) తమ పలు ఉత్పత్తుల ధరలను తగ్గించనున్నట్లు ప్రకటించింది. సంస్థ విక్రయించే కిసాన్ జామ్, హార్లిక్స్, లక్స్ సోప్, డవ్ షాంపూ వంటి ధరలు దిగి రానున్నాయని పేర్కొంది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవల జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పన్ను శ్లాబులను 5. 12 శాతంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హెచ్‌యుఎల్ ధరల సవరణ చేసింది.

# మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా జూబ్లీహిల్స్‌లో గెలువరు కేటీఆర్




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 3**

పదేండ్లలో జూబ్లీహిల్స్‌లోని బస్తీవాసులకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లయినా కట్టించిన్రా? బడాబాబులకు సద్దులు మోసిన మీరు జూబ్లీహిల్స్‌లో గరీబోళ్లను పట్టించుకున్నరా? మీరు ఇక్కడ గెలిస్తే మీ పార్టీ ఏమన్నా అధికారంలోకి అస్తదా? మీ ఇంట్ల పంచాదినే సక్కదిద్దుకోని మీరు ఇక్కడ గెలిచి ఏం చేస్తరు డ్రామారావు

# వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందనిరెండేళ్ల కూతురిని చంపేసిన తల్లి



**మెదక్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శభాష్పల్లిలో వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని భావించిన తల్లి ప్రియుడి కోసం కన్నకూతురినే గొంతునులిమి చంపేసిందో కర్కశ తల్లి. మెదక్ జిల్లా శభాష్పల్లి కి చెందిన మమత కు భాస్కర్ తో వివాహం కాగా పిల్లలు చరణ్ (4), తనుశ్రీ (2) ఉన్నారు. భాస్కర్ తో కలిసి ఉండలేనంటూ పుట్టింటికి వెళ్లిన ఆమెకు ఫయాజ్తో వివాహేతర సంబంధం ఏర్పడింది. కొడుకును తన తల్లి వద్దే వదిలేసి పాపను తీసుకొని ప్రియుడితో వెళ్లిపోయింది. అదేరోజు తనుశ్రీని గొంతునులిమి చంపి గ్రామ శివారులో పాతిపెట్టింది.

# ఈ నెల 23 నుంచి ఇందిరమ్మ చీరలు పంపిణీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

దసరా కానుకగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలు ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేసిన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు ఇప్పటికే 50 లక్షల చీరలు తయారీ.. మరో 10 లక్షల చీరలు ప్రాసెసింగ్ ఒక్కో చీర తయారీకి దాదాపు 800 రూపాయలు ఖర్చు అయినట్లు సమాచారం.

# భారత దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని ఆయుధ ఒప్పందం జయహో భారత్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 దేశ సైన్యం నికి కనీసం బులెట్ ప్రూఫ్ జాకెట్లు కొనలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాదు ఈ రోజు ఉన్న ప్రభుత్వం 2లక్షల కోట్లతో దేశ త్రివిధ దళాలలో ఒకటైనా వాయుసేన కు 114 రాఫెల్స్ ఫైటర్ జెట్స్ కొనడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు ఒక ఫైటర్ జెట్ విలువ 1754. కోట్ల రూపాయలు అది కూడా 60% make in india లో ఇక నా దేశం వైపు ఏ విదేశీ కుక్కలు తొంగి చూడాలని చూస్తే వాళ్లకు నూకలు చెల్లినట్లే ఈ ఫైటర్ జెట్స్ భారత దేశ సరిహద్దులు మొత్తం మోహరిస్తారు ఇప్పుడు ఉన్న భారత ప్రభుత్వం చేతగాని అసమర్థ దద్దమ్మ చేవ చచ్చిన ప్రభుత్వ కాదు నరేంద్రుడనే 56 ఇంచుల చాతి గల మొదటి కాపలా దారుడు. అదే మీ లాంగ్వేజ్ లో ?ట్కకీదార్ ఒక చేనుకు కొంచెం లాగా కాపలా కాస్తున్నాడు

# హెూమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో 50 ఉచిత హెూమియో వైద్య శిబిరం ఘనంగా ప్రారంభం చేసిన భాస్కర్ రెడ్డి



కర్నూలు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామం ప్రధానమైన రహదారిలో దయాల్బాగు రాధాస్వామి చారిటబుల్ హెూమియో డిస్పెన్సరి ఆధ్వర్యంలో 50వ ఉచిత హెూమియో వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. డాక్టర్ కె. భాస్కర్ రెడ్డి. పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాని సబ్–కలెక్టర్ మార్య భరద్వాజ్, ఐ.ఏ.ఎస్ ఆదోని. విచ్చేసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్–కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు ఉచితంగా అందించడం ఒక గొప్ప సేవ అని అన్నారు. చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా హెూమియో వైద్యం ద్వారా సమయానికి చికిత్స పొందితే పెద్ద సమస్యలు రాకుండా నిరోధించవచ్చని ఆయన సూచించారు. డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ శిబిరాల ద్వారా ఇప్పటి వరకు వేలాది మంది రోగులు లాభం పొందారని తెలిపారు. 50వ శిబిరం సందర్భంగా మరింత విస్తృతంగా వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నిర్వాహకులు, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజలకు ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు.

# తాడ్వాయి మండల ప్రాథమిక సహకార సంఘ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి






**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 1 3**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు తాడ్వాయి మండల వ్యవసాయ అధికారితో మాట్లాడి తాడ్వాయి మండలానికి ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది అని విచారణ చేశారు యూరియా గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఇప్పటికీ మండలానికి 1200 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. గత సంవత్సరం 1000 మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయింది.. ఈ సంవత్సరం 20000 ఎకరాల సాగులోకి వచ్చింది అని, ముఖ్యంగా 7500 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేస్తున్నారని అందుకే కొద్దిగా యూరియా కొరత ఏర్పడిందని, ఈ రెండు మూడు రోజుల్లో ప్రతి ఒక్క రైతుకు యూరియాను అందించే ప్రయత్నం చేస్తాం. శనివారంరోజున తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి ఆకస్మిక తనిఖీ చేసి, తాడ్వాయి మండల వ్యవసాయ అధికారితో యూరియా గురించి మాట్లాడి యూరియా ఎంత దిగుమతి అయింది అని యూరియా దిగుమతి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ తాడ్వాయి మండలంలో ముందు రోజు వచ్చిన యూరియా లారీలతో 1200 మెట్రిక టన్నుల యూరియా తాడ్వాయి మండలానికి వచ్చింది అని, అయితే గత ఏడాది ఇదే సమయానికి 1000 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చింది అయిన యూరియా కొరత ఏర్పడలేదని, ఇప్పుడు తాడ్వాయి మండలంలో ఇరవై వేల ఎకరాల పంట సాగులో ఉన్నాడని, అందులో 9150 ఎకరాలు వరి సాగులో ఉన్నదని, 7500 ఎకరాలు మొక్కజొన్న సాగులో ఉన్నదని, 2500 ఎకరాలు పత్తి పంట సాగులో ఉన్నదని, మిగిలిన ఎకరాల్లో ఇతర పంటల సాగులో ఉన్నదని అన్నారు. అలాగే గత ఏడాది కంటే ఈ ఏడాది మొక్కజొన్న సాగు ఎక్కువ అయినందున వరి పంటకు ఒక యూరియా బస్తా అవసరం అయితే మొక్కజొన్న పంటకు 3 బస్తాల యూరియా అవసరం పడుతున్నందున కొద్దిగా యూరియా కొరత ఏర్పడిందని, అయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా కొరత గురించి స్పష్టంగా చెప్పి, వెంటనే కావలసిన యూరియాను తక్షణమే పంపించాలని కోరారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని యూరియా కొరతను సాకుగా చూపిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని, ప్రజల వారి మోసపూరిత, కుట్ర పూరిత మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. ప్రతి ఒక్క రైతుకు ఇంకొక రెండు మూడు రోజుల్లో యూరియా అందిస్తానని హామీ ఇచ్చారు.


# తల్లిదండ్రులు లేని పిల్లల అండగా కూటమి సర్కార్.ప్రతి నెల రూ.4,000 జమ.. ఎలాగంటే?




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 14 ఏపీ సర్కార్ మరో తీపికబురు చెప్పింది. తల్లిదండ్రులు లేని పిల్లల అండగా నిలవాలని నిర్ణయించింది. అనాథ పిల్లల కోసం మిషన్ వాత్సల్య పథకం తీసుకువచ్చింది. పిల్లల చదువుకు, వారి పోషణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బు సహాయం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన అనాథ పిల్లలు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఐసీడీఎస్ ప్రాజెక్టుల వారీగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరుగుతుందని తెలిపింది. అర్హులైన పిల్లలు సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్త, పర్యవేక్షకురాలు, సీడీపీవో కార్యాలయాల్లో సంప్రదించి.. అవసరమైన పత్రాలు అందించాలని అధికారులు సూచించారు. ఈ మేరకు దరఖాస్తు చేసేందుకు పిల్లల జనన, ఆదాయ, కుల ధ్రువీకరణపత్రాలు అందజేయాల్సి ఉంటుంది. అలాగే తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ఆధార్, రేషన్‌కార్డు కాపీలు, బ్యాంక్ పాస్ బుక్, మిగిలిన పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. అయితే ఈ డాక్యుమెంట్‌లపై కచ్చితంగా గెజిటెడ్ అధికారి సంతకం ఉండాలి. అర్హుల ఎంపికలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో చదువుతున్న వారికి తొలి ప్రాధాన్యత ఇస్తారు. మిషన్ వాత్సల్య కింద ఎంపికైన వారికి నెలకు రూ. 4 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఫైనల్ జాబితా ప్రకటించనున్నారు. ఈ మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి అర్హుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యంగా తల్లిదండ్రులను కోల్పోయినవారు మాత్రమే అర్హులు. 2025 మార్చి 31 నాటికి 18 ఏళ్లలోపు వయసు ఉండాలి. వీరితో పాటుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు కూడా అర్హులు. అలాగే బాలల న్యాయ చట్టం– 2015 ప్రకారం నిరాదరణకు గురైన పిల్లలు కూడా అర్హులే. కుటుంబ వార్షిక ఆదాయం విషయానికి వస్తే.. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 72వేలు ఉండాలి. అదే పట్టణాల్లో అయితే రూ. 96వేలు మించకూడదు. ఈ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందజేస్తున్నాయి. కేంద్ర వాటా 60 శాతం, రాష్ట్రం 40శాతం డబ్బును అందజేయనుంది.


# ఈ అపాయింట్మెంట్ లెటర్ హైదరాబాద్ తెలంగాణ పోలీస్ డిజిపి ని కలిసిన అపాయింట్మెంట్ లెటర్ దుర్గం శరత్ చంద్ర

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని కొన్ని జిల్లాలకు చెందిన రెవెన్యూ అధికారులు మరియు ఇంకా కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులపై నాకు ఆర్.టి.ఐ తప్పుడు సమాచారం ఇచ్చిన రెవెన్యూ అధికారులపై త్వరలో పోలీస్ స్టేషన్లో కంప్లీట్ పెట్టబోతున్నాను సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్టేషన్ల నుండి కేసులు పెట్టడం మొదలుపెడితే హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డిజిపి ఆఫీసులో



The Director General of Police - Telangana
Head Quarters-Hyderabad

## మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు సుజాతక్క సరెండర్



**గద్వాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

గద్వాల పరిధి కేంద్ర కమిటీ సభ్యురాలు, మావోయిస్టు పార్టీ ఏకైక మహిళా నేత పోతుల కల్పన అలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. పశ్చిమ బెంగాల్‌లో 2011లో మృతి చెందిన అగ్రనేత కిషన్‌జీ భార్య సుజాతక్క, ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. ఆమెపై 106 కేసులు నమోదు కాగా, రూ.1 కోటి రివార్డు ఉంది. ఆమె లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ శనివారం మధ్యాహ్నం మీడియాకు తెలియజేస్తారు.

## దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం





**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

కాలుష్యం కారణంగా కేవలం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో మాత్రమే బాణసంచా కాల్చడంపై నిషేధం విధించారు మరి దేశంలోని ఇతర నగరాల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించిన సీజేఐ కేవలం ఢిల్లీ వాసులకు మాత్రమే స్వచ్ఛమైన గాలి కావాలా..? దేశంలోని మిగిలిన నగర ప్రజలకు అవసరం లేదా అని నిలదీసిన సీజేఐ విచారణ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తుచేసుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గత శీతాకాలంలో అమృత్‌సర్‌లో ఉన్నప్పుడు, పంజాబ్‌లో వాయు కాలుష్యం ఢిల్లీ కంటే దారుణంగా ఉందన్న సీజేఐ ఈ నెల 22వ తేదీకి విచారణ వాయిదా..

## ఫార్ములా-ఈకార్ రేసు కేసులో కీలక పరిణామం విజిలెన్స్ కమిషన్‌కు ఏసీబీ నివేదిక




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

హైదరాబాద్ఫార్ములా–ఈ కార్ రేసు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విజిలెన్స్ కమిషన్‌కు ఏసీబీ నివేదిక చేరింది. రెండు రోజుల్లో ఫైల్‌పై నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి విజిలెన్స్ కమిషన్ నివేదిక అందించనుంది. ప్రభుత్వం నుంచి తిరిగి ఏసీబీకి నివేదిక చేరుతుంది. కేటీఆర్, ఐఏఎస్ అరవింద్, బీఎల్ఎన్ రెడ్డి ప్రాసిక్యూషన్‌పై తుది నివేదిక ఉండనుండటం గమనార్హం. బీఆర్?ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హుస్సేన్ సాగర్‌దగ్గర ఫార్ములా–ఈ కార్ రేస్ నిర్వహించారు. ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ కోసం బ్రిటన్‌కు చెందిన ఫార్ములా–ఈ ఆపరేషన్స్, హైదరాబాద్‌కు చెందిన గ్రీన్‌కో సిస్టర్ కంపెనీ ఏస్ నెక్స్ట్ జెన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్(ఎంఏయూడీ) మధ్య 2022 అక్టోబర్25న త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. దీని ప్రకారం నాలుగు సీజన్లకు గాను మూడేండ్ల పాటు రూ.600 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. ఇందులో భాగంగా హుస్సేన్‌సాగర్ పరిసరాల్లో సీజన్ 9,10,11,12 కోసం ట్రాక్ నిర్మాణం సహా ఇతర మౌలిక సదుపాయాలను ఎంఏయూడీ సమకూర్చాల్సి ఉంది.

## కూకట్‌పల్లి మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

రాంచీలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు నగదు, బంగారం కోసం రేణు అగర్వాల్ హత్య హత్య తర్వాత రాంచీకి పారిపోయిన నిందితులుక్యాబ్‌లో విశాఖ మీదుగా రాంచీ వెళ్లిన నిందితులునిందితుల ఫొటోలు ఇన్‌స్టాలో చూసిన క్యాబ్ డ్రైవర్ పోలీసులకు సమాచారం ఇచ్చిన క్యాబ్ యజమాని హత్యకు ముందు తూప్రాన్‌లో హర్ష గ్యాంగ్ పార్టీ ఢిల్లీలో నిఖిల్ అనే వ్యక్తితో టచ్‌లో ఉన్న హర్ష ప్రస్తుతం పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు

## కరెంట్ ఆఫీస్ సెంటర్ లో విద్యార్థిని రాత్రి దారుణ హత్యా

**బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తయిన మైథిలి ప్రియను కత్తితో పొడిచి చంపేసిన నిఖిల్..**
**మాట్లాడాలని రూముకి పిలిచి.. కత్తితో పొడిచి చంపిన స్నేహితుడు.. ఆపై పోలీస్ స్టేషన్లో లొంగుబాటు**
**మృతదేహాన్ని నెల్లూరు మార్చురీకి తరలించిన పోలీసులు**
**నిందితున్ని కఠినంగా శిక్షించాలని మృతురాలి బంధువులు డిమాండ్.**




**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

ఆగని కత్తి పోట్లుగాల్లో కలిసి పోతున్న ప్రాణాలు..మానవ మృగాలు గా మారుతున్న యువత. కత్తి కల్చర్ పోయేది ఎప్పుడు?ప్రజల ప్రాణాలకు ముప్పు తప్పేది ఎప్పుడు రాజకీయ నీడలో రౌడీ షీటర్లు అండతో కత్తులు పట్టిన వందల మంది మానవ మృగాలు,వీరితో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజల ప్రాణాలకు పెనుముప్పు రెండు రోజుల క్రితం గూడూరులో ఓ యువకుడిని అత్యంత దారుణంగా కత్తులతో నరికి చంపిన ఘటన మరౌక ముందే నెల్లూరు నగరంలో ఓ యువతిని నమ్మించి అత్యంత కిరాతకంగా పొడిచి చంపిన ఘటన నెల్లూరు జిల్లా ప్రజల్లో తీవ్ర భయాందోళన రేకెత్తిస్తుంది పోలీసు లాఠీలకు కౌన్సిలింగ్కు మానవ మృగాలు భయపడే పరిస్థితి పోయింది ఇక తూటాలకు పని చెప్పందే పరిస్థితి అదుపులోకి వచ్చేలా లేదు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రజాస్వామ్యం శాంతి భద్రతలు పూర్తిస్థాయిలో గతి తప్పిన వేళ ఎంత ప్రయత్నించినా పోలీసులు లా అండ్ ఆర్డర్ ను అదుపులోకి తీసుకురావాలని ఎంత ప్రయత్నిస్తున్న కొన్ని సంవత్సరాలుగా వెళ్ళూనుకు పోయిన నేర సామ్రాజ్యం పై విజయం సాధించలేకపోతున్నారు

## ఏపీలో మరోసారి బార్ల లైసెన్స్ గడువు పెంపు






**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

మరోసారి బార్ల లైసెన్స్ దరఖాస్తులకు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం సెప్టెంబర్ 17న సాయంత్రం 6 గంటల వరకు గడువు 18న లాటరీ విధానంలో లైసెన్సులు మంజూరు 432 బార్లకు రీ–నోటిఫికేషన్ జారీ ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎక్సైజ్ శాఖ.

## రెవెన్యూ గెస్ట్ హౌస్ లో గ్రేటర్ వరంగల్ స్థాయి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ( ఎల్. జెఏసి) సమావేశము...





హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:–ఈరోజు హన్మకొండలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ లో గ్రేటర్ వరంగల్ స్థాయి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ( ఎల్ జెఏసి) సమావేశము జరిగింది. ఈ సమావేశంలో ట్రైస్ సిటీలో ఉన్న లంబాడి విద్యార్థులను యువజనులను ఉద్యోగులను మహిళలను విద్యావేత్తలను రాజకీయవేత్తలను ఏకం చేసి లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ను కాపాడుకునేందుకు మహోన్నత ఉద్యమానికి సిద్ధమవ్వాలని తీర్మానించనైనది.

ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ –జె ఏ సి) నూతన అడ్ హక్ కమిటీని రాష్ట్ర కన్వీనర్లు జైసింగ్ రాథోడ్, జాటో కిషన్ నాయక్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

చైర్మన్ – భూఖ్య మోతిలాల్ నాయక్,
కన్వీనర్ 1, బానోత్ నవీన్ నాయక్,
కన్వీనర్ 2, నునావత్ జవహర్ నాయక్,
కో కన్వీనర్లుగా,
భూక్య హుస్సేన్ నాయక్,
గుగులోత్ వీరమ్మ భాయి,
ధరావత్ రామచందర్ నాయక్,
ధరావత్ దేవేందర్ నాయక్,
అంగుత్ సుధాకర్ నాయక్,
లావుడియా రాజు నాయక్,
అజ్మీర సునీత బాయి,
తేజావత్ పడి కుమార్ నాయక్,
భూక్య రమేష్ నాయక్,
బానోత్ వీరు నాయక్,
లావుడియా బాలు నాయక్,
బానోత్ అశోక్ నాయక్,
బానోత్ శ్రీకాంత్ నాయక్,
భూక్య సిద్దు నాయక్,
ధరావత్ రాము నాయక్,
లావుడియా రాము నాయక్,
బానోత్ ఈరియా నాయక్...

## జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు మాధవరం సత్యనారాయణ ఈరోజు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:–**

అనంతరం జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ నివాసంలో కార్యకర్తలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు మాధవరం సత్యనారాయణ ఈరోజు హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ నివాసంలో కార్యకర్తలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ అనేది సంఘ సిద్ధాంతాలపై నడిచే పార్టీ అని, ప్రతి కార్యకర్త కూడా అదే ప్రేమ, ఆప్యాయతతో దేశం కోసం, ధర్మం కోసం సేవ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అందరితో కలిసి సామూహిక భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మునిగంటి సురేష్, కౌకుట్ల చంద్రారెడ్డి, సింగిరెడ్డి వెంకటరెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి, కందాడి సత్తిరెడ్డి, శోభా రెడ్డి, రామోజీ, అమర మోహన్ రెడ్డి, ఏనుగు రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ బలరాం, మాజీ కౌన్సిలర్లు బుధవారం లక్ష్మి, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆల్ పార్టీ సమావేశం...





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం ఈరోజు నాగారం మున్సిపాలిటీలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆల్ పార్టీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మున్సిపాలిటీ సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటైన ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి జేఏసీ అధ్యక్షులు జయకుమార్ , వైస్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ గంద్ర కమలాకర్ పటేల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు: ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయినాథ్ గౌడ్ నిమ్మల శ్రీనివాస్ టిఆర్ఎస్ నాయకులు కేశవరెడ్డి – బిజెపి మాజీ అధ్యక్షుడు జంగారెడ్డి ఉమామహేశ్వర్ గౌడ్ టిడిపి నాయకులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి – జన సమితి అధ్యక్షుడు మరియు ఇతర రాజకీయ, సామాజిక ప్రముఖులు సమావేశంలో నాగారం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. రాజకీయాలకు అతీతంగా, ప్రజల కోసం అందరి సమన్వయంతో ముందుకు సాగాలని నాయకులందరూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీలూ కలిసికట్టుగా పని చేయాలని నిశ్చయం చేసుకున్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ నాగారం మున్సిపాలిటీ....

## ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్న ఇందిరమ్మ ఇళ్లు రఘు వర్మ వి బి సి

భువనగిరి జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, భార్య నగలు తాకట్టు పెట్టి పిల్లర్ల వరకు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారుడు పీట్ల రాజు బిల్లు మంజూరు చేయమని అడగగా, నీకు ఇల్లు రాదని తేల్చి చెప్పిన అధికారులు దీంతో తల గోడకేసి బాదుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బాధితుడు అప్పు చేసి ఇంటి నిర్మాణం చేశానని, ఇప్పుడు తనకు ఆత్మహత్యే దిక్కని వాపోతున్న బాధిత లబ్ధిదారుడు



## ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్ పై మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు






**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

పాకిస్తాన్ తో మ్యాచ్ నిర్వహించాల్సిన అవసరం ఏంటి? ఈ మ్యాచ్ జరగకూడదని దేశం మొత్తం చెప్తుంది అలాంటప్పుడు ఈ మ్యాచ్ ఎందుకు నిర్వహిస్తున్నారు ఇది కూడా ట్రంప్ ఒత్తిడితోనే జరుగుతోందా? ట్రంప్ కు ఇంకా ఎంతవరకు తల వంచుతారు? - ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

## స్కూల్ ముసుగులో మత్తు పదార్థాల దందా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

బోయిన్ పల్లిలోని మేధా స్కూల్ లో భారీగా డ్రగ్స్ తయారీ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్ లో విస్తుపోయే విషయాలు పాఠశాల డైరెక్టరే స్కూల్ ను డ్రగ్స్ తయారీ కేంద్రంగా మార్చినట్లు సమాచారం స్కూల్ ఆఫీస్ రూమ్ తో పాటు మరో రెండు రూములలో మత్తు పదార్దాల తయారీ 7 కేజీల ఆల్ఫాజోలం, రూ. 20 లక్షల నగదు స్వాధీనం.

## మహిళా ఉద్యోగిని వేధింపుల కేసులో పెగడపల్లి మం. తహసీల్దార్ రవీందర్ పై కేసు నమోదు.



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

ఓ మహిళా ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పోలీసులకు పిర్యాదు చేసిన బాధితురాలు విధి నిర్వహణ లో కలిసి పని చేసిన మహిళా ఉద్యోగికి వాట్సప్ లో అసభ్యకరంగా మెసేజ్ లో చేయడం, కాల్స్ చేసి వేధించిన ఎమ్మార్వో రవీందర్. పోలీసులకు ఫిర్యాదు చేస్తుందన్న విషయం తెలుసుకుని మరో ఎమ్మార్వో తో రాజీ కుదుర్చుకునే ప్రయత్నం చేసిన ఎమ్మార్వో రవీందర్. బాధిత మహిళ ఉద్యోగి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన జగిత్యాల పోలీసులు.

## ఆర్థిక ఇబ్బందుల వలన ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నా మహిళ..



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ అంకిరెడ్డిపల్లి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నీలం కమలమ్మ (వయస్సు: 50 సంవత్సరాలు) అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల వలన 12.09.2025 న తన ఇంటిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయమై ఆమె కుమారుడు నీలం సంపత్ కుమార్ (వయస్సు: 21 సంవత్సరాలు) ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

## సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు**



నివాస్ న్యూస్ ప్రతినిధి. సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కె విజయరాములు మండల కార్యదర్శి అబ్రహం డిమాండ్ చేశారు. శనివారం అమరచింత పట్టణంలో సిపిఐ మండల కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వాలు చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులు అని గుర్తు. గత ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహిస్తామని అధికారంలోకి వచ్చాక ఆ మాటే మరిచిపోయారని ఆరోపించారు. ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూరియా కొరత పై వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. యూరియా కొడతాను రెండు రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. యూరియా లేఖ రైతులు ఆగమవుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండడం బాధాకరమన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తుందని ప్రజా వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా మాకు కమ్యూనిస్టులు మాత్రమే పోరాటం కాకుండా కలిసి వచ్చే శక్తులన్నీ కేంద్రంపై పోరాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గద్దె దిగితేనే ఈ దేశానికి రక్షణ ఉంటుందని ఆయన అన్నారు. సిపిఐ మండలంలోని సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిందని సమస్యల పరిష్కారం కోసం ప్రజలను జాగృతం చేసి పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవీందర్ శ్యాంసుందర్ కుతుబ్ లక్ష్మీనారాయణ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు

**రోజువారీ జీవితంలో హిందీ యొక్క ఔచిత్యాన్ని తెలిపిన ప్రిన్సిపాల్ రావూరి నివేదిత**



**నివాస్ న్యూస్ ఖమ్మం**

శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం - 1 బ్రాంచ్‌లో శనివారం హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, ప్రేరణాత్మక గీతాలు, పాత్రధారణలు, కథా వివరణలు ప్రదర్శించారు. మీరాబాయి, కబీర్ దాస్, రహీమ్ తదితర కవుల వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో తల్లిదండ్రులు కూడా పాల్గొని విద్యార్థుల ప్రతిభను ఆస్వాదించారు. ప్రిన్సిపాల్ రావూరి నివేదిత మాట్లాడుతూ.. హిందీ ఎలా రాష్ట్ర భాషగా, రాజ్య భాషగా అవతరించిందో వివరించారు. హిందీ మాట్లాడటంలోని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి ప్రేరణనిచ్చారు. ఈ

కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ప్రిన్సిపాల్ రావూరి నివేదిత, వైస్ ప్రిన్సిపాల్ యాచమనేని శశాంక్, డీన్ చంద్రశేఖర్, ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్, సైదులు బాబు, హిందీ హెచ్.ఓ.డి సలీం, ఆకాష్ మరియు ఇతర అధ్యాపకులు పాల్గొని విజయవంతం చేశారు.

## అమరావతి జిల్లా ఎస్ పి లతో సీఎం చంద్రబాబు సమీక్ష.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

జిల్లాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీలు ప్రభుత్వ విధానాలు సహా పలు అంశాలపై సీఎం దిశానిర్దేశం అనంతరం మంత్రులు, సెక్రటరీలతో చంద్రబాబు సమావేశం. ఈనెల 15, 16 తేదీల్లో తలపెట్టిన కలెక్టర్ల సదస్సుపై చర్చ. మంత్రులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచన. సవాళ్లను దాటి సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నామన్న సీఎం. పాలనలో వేగం పెరగాలంటూ మంత్రులు, అధికారులకు సూచన.

## సీరోలు రెవిన్యూ కార్యాలయంలో యూరియా పంపిణీపై మండల స్థాయి ప్రణాళిక.

**సీరోల్ మండల తాసిల్దార్ పున్నంచందర్**
**మండల వ్యవసాయ అధికారి తుమ్మెద చయరాజ్**
**సబ్ ఇన్స్పెక్టర్ గండ్ర సంతోష్ రావు**
**ఎంపీడీవో మొహమ్మద్ గౌస్**

సీరోల్, సెప్టెంబర్ 13(నివాస్ న్యూస్):మహబూబాబాద్ జిల్లా,సీరోలు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలోని నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో తాసిల్దార్ పున్నంచందర్ పాల్గొని మాట్లాడుతూ ఇప్పటి వరకు 635ఎం టీ (మెట్రిక్ టన్నుల) యూరియా కాంపెల్లి,మన్నెగూడెం మండల సహకార సంఘాల ద్వారా తేది: 12.09.2015 వరకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శనివారం నుండి రైతుబంధులో ఉన్న లిస్ట్ ప్రకారం అసలు యూరియా అందని రైతులకు ప్రాధాన్యత ఇస్తూ రోజువారి లిస్టులు తయారు చేసి వాట్సాప్ గ్రూపుల ద్వారా సామాజిక మాధ్యమాల ద్వారా రైతులకు గ్రామాలకు సమాచారం చేరవేస్తాము అని తెపినారు. పోలిస్ సహకారంతో, రెవెన్యూ, పంచాయితీ,వ్యవసాయ శాఖకు పూర్తి స్థాయిలో నిమగ్నవై ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.



సంవృద్ధిగా మూరియా పంపిణి రైతులకు మండల రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందుకని ప్రతి రోజు సంవృద్దిగా యూరియా సరఫరా జరుగుతుంది. కావున ఆదుకై రైతు ఆందోళన చెందవద్దని తెలయచేస్తున్నాము. రైతులు సమన్వయా పాటించి అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయమని కోరుతన్నాము ప్రతి ఒక్క రైతుకు యూరియా పంపిణీజరుపబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పూర్ణచందర్,ఎంపీడీవో మహమ్మద్ గౌస్,అగ్రికల్చర్ ఆఫీసర్ తుమ్మెద చయరాజ్, సీరోలు సబ్ ఇన్స్పెక్టర్ గండ్ర సంతోష్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టులదే

**తెలంగాణ విలీన దినోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్.**
**ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులునల్లు సుధాకర్ రెడ్డి**

కురవి సెప్టెంబర్ 13(నివాస్ న్యూస్): కమ్యూనిస్టుల నాయకత్వంలోనే నాటి వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందనేది చరిత్ర చెప్పే వాస్తవమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద అరుణపతకాన్ని ఎగురవేసి, జోహార్లు అర్పించి, సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నిజాం నిరంకుశపాలన పై, రజాకార్ల అకృత్యాలపై, దొరల దేశ్ముక్ ల దౌర్జన్యాల పై కమ్యూనిస్టుల నాయకత్వంలో కొనసాగి, నాల్గు వేల మంది కార్యకర్తల భలిదానలతో ,10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, వేలాది గ్రామాలను భూస్వాముల కబంధహస్తాల నుండి విముక్తం చేసి, నిజాం పాలన అంతానికి చరమ గీతం పాడి, భారత్ లో విలీనం అయ్యేవిధంగా




పోరాడిన ఘన చరిత్ర కేవలం కమ్యూనిస్టులది మాత్రమే నని, బీజేపీ లాంటి పార్టీలు మసి పూసి మారేడు కాయలు అమ్మెవిధంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడాన్ని తెలంగాణ ప్రతి బిడ్డ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు తెలంగాణ విలీన దినోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు .సిపిఐ సీనియర్ నాయకులు కందుల యాకయ్య అరుణ పతకాన్ని ఎగుర వేయగా, మండల కార్యదర్శి కరణం రాజన్న, సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, బోల్లు వెంకన్న, గజ్జి చంద్రయ్య,కన్నె వెంకన్న, నర్సింగం గురువయ్య ,కలగూర నాగరాజు, బుదేగే పిచ్చయ్య, వెంకన్న, నల్లు మధుసూదన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,సూర్యనారాయణ, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ పి ఏ సి ఎస్ లో యూరియా పంపిణీ సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

కాగజ్నగర్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 కాగజ్ నగర్: పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న యూరియా పంపిణీ యొక్క సరళిని పరిశీలించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా టోకెన్లు ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో యూరియా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదిలాబాద్ నుండి రేపు మరింత యూరియా సిర్పూర్ నియోజకవర్గానికి వస్తుందని తెలిపారు.



రైతులు సంయమనం పాటించి యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని తెలిపారు.

## అటవీ ప్రాంతంలో ఆదివాసీల గుడిసెలు తొలగిస్తున్న అధికారులు మంచిర్యాల జిల్లాలో ఉద్రిక్తత

మంచిర్యాల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 మంచిర్యాల జిల్లా దమ్మన్నపేట అటవీ ప్రాంతంలో పోడు రైతుల గుడిసెలు, పంటలు ధ్వంసం చేస్తున్న అటవీ శాఖ అధికారులు మూడు జేసీబీలతో 80 ఎకరాల పంట ధ్వంసం చేసిన 300 మంది ఫారెస్ట్ సిబ్బంది 16 మంది ఆదివాసీ మహిళలను అరెస్టు చేసిన పోలీసులు మహిళలపై దాడులు చేస్తున్నారంటూ అధికారులతో వాగ్వాదానికి దిగిన పోడు రైతులు నిన్న గుడిసెలు తొలగించేందుకు వచ్చిన అధికారులపై దాడి చేసి, వారి కళ్లలో కారం చల్లిన పోడు రైతులు.



# ఎయిమ్స్ బీబీనగర్‌కి నూతన శోభ

## మేశ్రమ్, అగర్వాల్ రాకతో పారదర్శక పాలన








**హైదరాబాద్, నివాస్ న్యూస్ (సెప్టెంబర్ 13) :**

కేంద్ర ప్రభుత్వం స్థాపించిన ప్రతిష్టామయ సంస్థ ఎయిమ్స్ బీబీనగర్ ప్రారంభ దశలో కొన్ని తీవ్రమైన ఆరోపణలు, ఫిర్యాదులు ఎదుర్కొంటోంది. ఈ ఆరోపణలు సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయగలవని, విద్యార్థుల చికిత్సా కార్యకలాపాలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు నాయకులు, విద్యార్థులు, ఫ్యాకల్టీ సూచిస్తున్నారు. అయినప్పటికీ, ఇవి ఇంకా అధికారికంగా పూర్తిగా నిర్ధారించబడలేదు ం అందువల్ల స్వతంత్ర, పారదర్శక విచారణ తప్పనిసరి అని సమాజంలోని పలు వర్గాలు కోరుతున్నాయి.

ప్రధాన ఆరోపణల సంగ్రహం:

నియామకాల్లో అనుమానాస్పద చర్యలు:

ఫ్యాకల్టీ నియామకాలలో రిజర్వేషన్ నిబంధనల ఉల్లంఘన, మెరిట్‌కి బదులుగా అన్యులకూ ప్రాధాన్యం ఇవ్వబడినట్లుగా ఫిర్యాదులు వచ్చాయి. కొంతమంది పోస్టుల నియామకాలు అనైతికంగా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

ఒప్పంద సిబ్బంది పై దుర్వినియోగం:

ఒప్పంద ఆధారిత నియామకాలలో దుర్వినియోగం, వేతనాల మోసం జరిగిందనే ఫిర్యాదులు, ఉద్యోగుల గోచరాలు వచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఈ నిచ్చెనలపై స్పష్టత పొందాల్సిన పరిస్థితి ఉంది.

పని వాతావరణం మరియు మానసిక ఒత్తిడి:

ఫ్యాకల్టీ, రెసిడెంట్లు, ఇతర సిబ్బంది మధ్య నమ్మకశూన్యత, వాతావరణం విషమతపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ తీవ్రతైన ఒత్తిడిలు విద్యార్థుల జీవన స్థితులపై కూడా ప్రభావం చూపినట్లు సూచనలు ఉన్నాయి.

కమిటీ నిర్మాణంలో అసమతుల్యత: దర్యాప్తు లేదా నిర్ణయాల కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీల్లో స్వతంత్ర స్థాయి తక్కువగా ఉండటం, కొంతమంది అనార్హులను సభ్యులుగా ఏర్పాటు చేయటం వంటి ఆందోళనలు వ్యక్తమయ్యాయి.

వర్గీయ వివక్షలు, ఆర్థిక అనుమానాలు: కొంతమంది వర్గాలకు చెందినులకు పునరావృత వేధింపుల ఆక్ష్యాపనలు, పైస్థాయి అధికారుల ఆర్థిక కార్యకలాపాలపై అనుమానాలు ఇప్పటికే బహిర్గతం అయ్యాయి.

పై ఆరోపణలు వివిధ నివేదికలు, ఉద్యోగుల ఫిర్యాదులు మరియు పత్రాలతో వెలుగులోకి వచ్చాయిబీ ఇవన్నీ ప్రస్తుతానికి అనధికారికంగా ఉన్నాయి. నిజానిజాలను నిర్ధారించడానికి స్వతంత్ర విచారణ అవసరం.

కొత్త నేతృత్వం ం పునరుద్ధరణకి ఆశ

కేంద్రం, సంబంధిత శాఖలు సంస్థ పునరుద్ధారణకు చర్యలు ప్రారంభిస్తూ కొత్త బాధ్యతలు అప్పగించాయి. ప్రధాన నియామకాలు:

పద్మశ్రీ డా. చంద్రశేఖర్ మేశ్రమ్ ప్రెసిడెంట్:

న్యూరాలజీ రంగంలో అనుభవం కలిగిన నాయకుడు, క్లినికల్ విధానాలకు, విద్యాసేవలకు పరిమిత అనుభవం ఉన్నట్లు పేర్కొంటున్నారు.

ప్రొఫెసర్ డా. అమితా అగర్వాల్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్:

రూమాటాలజీ, క్లినికల్ ఇమ్యూనాలజీ రంగాల్లో ప్రతిష్టాత్మక పరిశోధకురాలుబీ విద్యా మార్గదర్శకత్వం మరియు నైతిక పరిపాలనపై దృష్టి ఉంటుందనే ఆశ వ్యక్తమవుతోంది. ఈ నియామకాలు స్థానిక విద్యార్థులు, ఫ్యాకల్టీ మరియు ప్రజలకి ఒక ఆశ కలిగిస్తున్నప్పటికీ, నిరంతరమైన పునరుద్ధరణను నిర్ధారించడానికి తక్షణ చర్యలూ, పారదర్శకతవూ అవసరం.

ప్రజల కోరలు ం అమలుకు తగిన సూచనలు

సామాజిక విశ్వాసాన్ని తిరిగి పొందడానికి కింది చర్యలను ప్రజలు, విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ నిర్దిష్టంగా కోరుతున్నారు:

స్వతంత్ర, పారదర్శక విచారణ కమిటీల స్థాపన:

అన్ని ముఖ్య ఆరోపణలపై కేంద్ర స్థాయిలో లేదా పూర్తి స్వతంత్రంగా కమిటీలు ఏర్పాటు చేసి తక్షణ దర్యాప్తు చేయాలి. కమిటీల సభ్యుల ఎంపికలో పారదర్శకత తప్పనిసరి.

నియామక విధానాల పారదర్శకత:

రిజర్వేషన్, మెరిట్, పరీక్షా మార్కుల వివరణ, ఎంపిక ప్రమాణాలు పబ్లిక్ పోర్టల్ ప్రతిభావంతంగా పొందుబడి ఉండాలిబీ నియామకల సంబంధించిన పూర్తి విశ్లేషణను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

ఒప్పంద సిబ్బంది హక్కుల రక్షణ:

ఒప్పంద ఉద్యోగుల పై వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకాన్వేషణ, వేతనాలపై స్పష్టత ఇవ్వడం మరియు అవసరమైతే పునరావాస విధానాలు అమలు చేయాలి.

మానసిక ఆరోగ్య సేవలు:

ఫ్యాకల్టీ, రెసిడెంట్లు, సిబ్బంది కోసం తక్షణ మానసిక ఆరోగ్య పరిష్కారాలు, ట్రామా మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు ప్రారంభించాలి.

పబ్లిక్ సమాచారం మరియు ఫిర్యాదు వ్యవస్థ:

దర్యాప్తుల పురోగతి, సంస్కరణల సమాచారం సమయానుకూలంగా పంచి విశ్వాసాన్ని పునరుద్ధరించాలిబీ ఆన్లైన్ ఫిర్యాదు బాక్స్/పోర్టల్ ఏర్పాటు చేయాలి.

ఎయిమ్స్ బీబీనగర్‌లోని ఆరోపణలు తీవ్రమైనవని స్పష్టమే. కొత్తగా నియమితులైన మేశ్రమ్ , అగర్వాల్ రాకతో , నిజమైన పరిష్కారం కనిపించాలంటే పారదర్శక, స్వతంత్ర దర్యాప్తులు, నియామక పద్ధతుల ఒబ్జెక్టివ్ శుద్ధి, మరియు ఉద్యోగులతో పాటు రోగుల హక్కుల రక్షణకు నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి. కొత్త నేతృత్వం మాటల్లో కాకుండా కార్యాచరణలో నిబద్ధత చూపించి మాత్రమే సంస్థ యొక్క ప్రతిష్ఠను, రోగులకు అందించే ఆదర్శ సేవను పునఃస్థాపించగలదు. సమాజం, విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ యొక్క పాక్షిక పర్యవేక్షణతోనే ఈ మార్పు సుస్థిరమవుతుంది.

# జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు

## తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13**

జైలు సిబ్బంది క్రమశిక్షణ, క్రీడల్లో నైపుణ్యతతో దేశవ్యాప్త గుర్తింపు లభించిందని తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ అన్నారు. హైదరాబాద్ లోని ఆర్ బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో జరిగిన 7వ ఆల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ – 2025లో 21 బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రం చాంపియన్‌గా నిలిచింది. పథకాలు సాధించిన క్రీడాకారులను శనివారం డాక్టర్ సౌమ్య మిశ్రా అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ కరాటే మరియు క్రావ్ మాగా విభాగాల్లో 10 బంగారు పతకాలు సాధించడంతో వారిలో ఉన్న అసాధారణ నైపుణ్యం మరియు క్రమశిక్షణను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. కరాటేలో తెలంగాణ కటా మరియు కుమితి విభాగాలలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారని అన్నారు. వ్యక్తిగత కటా (పురుషులు) లో గంపల రత్నం డి.ఎస్.పి. చల్లపల్లి సెంట్రల్ జైలు

బంగారు పతకం గెలుచుకున్నాడు. అలాగే టీం కటా లో కెప్టెన్ గా ధనావత్ మోహన్, హెడ్ వార్డర్, గంపల రత్నం, మరియు కాశీశ్వర బాబు, హెడ్ వార్డర్ సెంట్రల్ జైల్ హైదరాబాద్ , బంగారు పతకం సాధించారు. వ్యక్తిగత కుమితి విభాగంలో నేథి రాజేష్, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60 కిలోలకు తక్కువ), తరుణ్ పొట్టబతిని, వార్డర్, చల్లపల్లి సెంట్రల్ జైల్ (67– 75 కిలోలు), కశిశ్వరబాబు (75 – 84 కిలోలు), మరియు మామిడి పరాశరన్, వార్డర్, జిల్లా జైల్, నల్గొండ (84 కిలోల పైగా) బంగారు పతకాలు గెలుచుకున్నారు, అలాగే కుర్మ రావు మెండా, వార్డర్, చర్లపల్లి సెంట్రల్ జైల్ (60–67 కిలోలు) కాంస్య పతకం సాధించాడు. మహిళల కుమితి విభాగంలో , జె. శ్రవంతి, హెడ్ వార్డర్, జిల్లా జైల్, కరీంనగర్ (50– 60 కిలోలు) బంగారు పతకం గెలుచుకుంది. తెలంగాణ మహిళల టీం కుమితి విభాగంలోకోమలత డోలు, వార్డర్, జిల్లా జైల్ కరీంనగర్, జె. శ్రవంతి (కెప్టెన్), మరియు ఎం. కల్పన, వార్డర్, స్పెషల్ ఫ్రిజన్ ఫర్ ఉమెన్, చంచల్ గూడ, హైదరాబాద్‌పురుషుల టీమ్ కుమితి విభాగంలో కాంస్య పతకం సాధించారు. తెలంగాణ పురుషుల టీమ్‌కుర్మ రావు మెండా (కెప్టెన్),

నేథి రాజేష్, కాశీశ్వర బాబు , మామిడి పరాశరన్,తరుణ్ పొట్టబతిని, గంపల రత్నం

క్రావ్ మాగాలో, తెలంగాణ వ్యక్తిగత మరియు టీమ్ ఈవెంట్లలో బంగారు పతకాలను గెలుచుకొని అత్యున్నత ప్రదర్శన కనబరిచారు. క్రావ్ మాగా వ్యక్తిగత ఈవెంట్ బంగారు పతకాలు కాశీశ్వర బాబు (కెప్టెన్) ధనవత్ మోహన్, కుర్మ రావు మెండా గెలుచుకున్నారు. క్రావ్ మాగా టీమ్ ఈవెంట్ లో

గంపల రత్నం (కెప్టెన్),

నేథి రాజేష్, కాశీశ్వర బాబు , కుర్మ రావుమెండా, మామిడి పరాశరన్, మరియు దనవత్ మోహన్ బంగారు పతకం గెలుచుకున్నారు. జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్, కరాటే కోచ్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి మార్గదర్శనంలో కరాటేల మరియు క్రావ్ మాగా లో

వీరు మెడల్స్ సాధించారు. గెలుపొందిన కరాటే క్రీడాకారులను డా. సౌమ్య మిశ్రా అభినదించారు. వారి కృషి మరియు కఠిన శిక్షణ తెలంగాణకు మొత్తం చాంపియన్‌షిప్ సాధించడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎన్. మురళి బాబు, ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ,

డా. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ జైలు శాఖ, హైదరాబాద్ రేంజ్, హైదరాబాద్‌బీ మరియు ఎ. శ్రీధర్, సూపరింటెండెంట్ ఖమ్మం

జిల్లా జైల్, , శీను నాయక్ డి.ఎస్.పి. పాల్గొన్నారు. ఈ మీట్లో తెలంగాణ రాష్ట్ర ప్రదర్శన అత్యున్నత క్రీడా నైపుణ్యం, జట్టు పద్ధతి, మరియు జైల్ సిబ్బంది ప్రొఫెషనల్ నైపుణ్యం మరియు క్రమశిక్షణకు దేశవ్యాప్తంగా ఒక ప్రమాణం ఏర్పాటు చేస్తుంది అని అన్నారు.

# అయ్యో పాపం ఆ తల్లి రోదన చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది దేవుడా ఆ పిల్ల వాడికి అప్పుడే నూరేళ్లు నిండాయా.వాటర్ బాటిల్ మూత మింగి ఏడాదిన్నర బాలుడు మృతి

అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 అనంతపురం జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గుత్తి సమీపంలోని ఎస్పీటీసీ ట్రాన్స్‌కో విభాగంలో ఏడీఈగా పనిచేస్తున్న మౌనిక విధులకు హాజరైన సమయంలో, ఆమె కుమారుడు ఏడాదిన్నర రక్షిత్ రామ్ ఆడుకుంటూ పొరపాటున వాటర్ బాటిల్ మూతను మింగేశాడు. అది గొంతులో ఇరుక్కో వడంతో ఊపిరాడక విల విల్లాడాడు. వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించినప్పటికీ, వైద్యుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. బాబు చనిపోయాడు. కొడుకుని కోల్పోయిన మౌనిక కన్నీరుమున్నీరుగా విలపించారు.



# యూరియా కోసం పడి కాపులు కాస్తున్న రైతులకు అన్నదానం కార్యక్రమం చేపట్టిన మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప





కౌటాల మండలం నివాస్ న్యూస్ సెప్టెంబర్ 13 శనివారంరోజు కౌటాల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వారు మాట్లాడుతూ రైతులు గ్రామాల నుండి ఉదయాన్నే వచ్చి పడిగాపులు కాస్తున్నారని వారు ఆకలితో అలమటించ కూడదనే ఉద్దేశ్యంతో ఈ అన్న దాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు. వారి వెంట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీఎంస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, డోంగ్రీ మధుకర్, ఆదే వసంత్, నేర్పల్లి బ్రహ్మయ్య, బండి శైలజా ప్రభాకర్ గౌడ్, భీమయ్య, డబ్బా బాపు, తిరుపతి మరియు కోనేరు కార్యకర్తలు పాల్గొన్నారు...

## కలర్‌షైన్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం

గూడూరు టౌన్ (తిరుపతి జిల్లా) : తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పరిధిలోని 'కలర్‌షైన్' ఫ్యాక్టరీలో శనివారం భారీ ప్రమాదం చోటుచేసుంది. ఈ ప్రమాదంలో జింక్ ద్రావణం మీద పడి ఒక కార్మికుడు చనిపోయారు. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తొలుత నెల్లూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కొందరి పరిస్థితి విషమించడంతో చెన్నయ్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పరిధిలోని తుంగపాలెంలో 'కలర్‌షైన్' పరిశ్రమ ఉంది. ఇందులో రంగురంగుల లేటెస్టు రేకులను తయారు చేస్తుంటారు. జింక్‌పాట్ (తొట్టె) వద్ద 600 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. హైడ్రోజన్ ఎంత వాల్యూమ్ ఉందో తెలుసుకునేందుకు సల్ఫర్ రాడ్‌ను వెలిగిస్తారు. అందులో గ్యాస్ తక్కువ మోతాదులో ఉంటే ఎటువంటి ఇబ్బందీ ఉండదు. ఎక్కువ మోతాదులో గ్యాస్ నిల్వలు ఉంటే ప్రమాదం. శనివారం ఎప్పటిలాగే హైడ్రోజన్ వాల్యూమ్ ఎంత ఉందో గుర్తించే ప్రయత్నం చేయగా గ్యాస్ నిల్వలు ఎక్కువగా ఉండడంతో ఒత్తిడికి గురై జింక్‌పాట్ ఒక్కసారిగా పగిలిపోయింది.

# బయటకు స్కూల్ లోపల డ్రగ్స్ ఫ్యాక్టరీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 14 పాఠశాల డైరెక్టర్ జయప్రకాష్ నిర్వహణ బోయినపల్లిలో మేధా స్కూల్‌లో విస్తుగొలిపే దృశ్యాలు పాఠశాలనే మత్తు పదార్థాల కేంద్రంగా మార్చేసిన ప్రబుద్ధులు రెండు గదుల్లో డ్రగ్స్ తయారు చేస్తున్న వైనం నిఘా పెట్టి పట్టుకున్న ఈగల్ టీం 7 కిలోల ఆల్ప్రాజోలం, రూ.25 లక్షలు స్వాధీనం. భారీ స్థాయిలో డ్రగ్స్ తయారు చేసేందుకు రియాక్టర్లు కూడా ఏర్పాటు చేసుకోవడం చూసి షాకైన పోలీసులు స్కూల్ మొదటి అంతస్తులో 8 రియాక్టర్లు గుర్తింపు. ఓ వైపు పుస్తకాలు, మరోవైపు డ్రగ్స్, రసాయనాలు

